అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

చిలుకానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

ఉప్పల్, అక్టోబర్ 20 : అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని చిలుకానగర్ డివిజన్ శ్రీనగర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్ కాలనీలలో రూ.63 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో సమస్యలను గుర్తించి, తగిన పరిష్కార చర్యలు చేపడుతున్నామని చెప్పారు. సీసీ రోడ్లతోపాటు, సీవరేజీ పనులు పూర్తిచేస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తగిన పరిష్కార చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు కొండల్, ప్రశాంత్‌నగర్‌కాలనీ అధ్యక్షులు డాక్టర్ విజయమోహన్, నేతలు ఏదుల కొండల్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, బాలకృష్ణ, నరేష్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, మహమూద్, శ్రీనివాస్, శేఖర్, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, షఫీ, అనీఫ్, ఆటో శ్రీను, సికిందర్ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు తోడ్పాటు అందిస్తామన్నారు. చిలుకానగర్ డివిజన్ మల్లికార్జున్‌నగర్‌లో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు రామచందర్ నాయక్ భార్య తులసి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, అశోక్‌చారి, ఉపేందర్, సుందర్, సంతోష్, పెంటయ్య పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



రామంతాపూర్ ఎంబీబీఎస్ విద్యార్థులకు విద్యాదీవెన చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పేదింటి విద్యార్థులకు అండగా ఉంటా

రామంతాపూర్:పేదింటి విద్యార్థులకు బీఎల్ఆర్ ట్రస్టు అండగా ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. విద్యా దీవెన పథకంలో భాగంగా ఆదివారం రామంతాపూర్,గోఖేలేనగర్‌కు చెందిన నెల్లి విరోనికా,శ్రీరామాకాలనీకి చెందిన పల్లెపు వైష్ణవి ఎంబీబీఎస్ ర్యాంక్ సాధించి సీట్లు పొంది ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్న వారికి ట్రస్టు అండగా నిలిచింది. ఈ మేరకు ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఫీజు కు చెందిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి,సర్వబాబు యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, శంకర్, జహంగీర్,శ్రీనివాస్‌రెడ్డి,చాంద్‌పాష, ప్రశాంత్‌గౌడ్,రాజు యా దవ్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి,శ్రీనివాస్, విజయలక్ష్మి, శ్రీను, ఆనంద్, టోని,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

మల్కాజిగిరి, అక్టోబర్ 20: వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శంకర్ కథనం ప్రకారం... జేఎల్ఎస్ నగర్‌కు చెందిన నాగరాజు(39) కూలీగా పనిచేస్తుంటాడు. కుటుంబ తగాదాల వల్ల భార్య తొమ్మిది సంవత్సరాల క్రితం నాగరాజుపై పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టింది. అప్పటి నుంచి మానసికంగా ఆందోళన చెందుతూ మద్యనాకి బానిసైనాడు. శనివారం రాత్రి తల్లితో పాటు భోజనం చేసి రెండవ అంతస్తులో ఉన్న తన గదిలోకి వెళ్లాడు. ఉదయం పద కొండు గంటలకు చూస్తే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోదరుడు నాగేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

22న వాహనాల వేలం

ఘట్‌కేసర్, అక్టోబర్20: ఘట్‌కేసర్ ఎక్సైజ్ శాఖకార్యాలయంలో పట్టుబడ్డ 4 బైక్‌లకు ఈనెల 22న వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జె.రవితెలిపారు. ఉదయం 11 గంటలకు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మందాడి సురేందర్‌రెడ్డినగర్‌లో ఉన్న ఎక్సైజ్ కార్యాలయంలో ఈవేలం పాటలు జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు 871 2658736,964 2377661 ఫోన్ నంబర్లలో సంప్రదించాన్నారు.